భగవద్భక్తి

★

ఏమిటి? ఇంటోనే బెల్లంముక్క నైవేద్యంచేస్తే సంతోషించడూ?" అని తప్పించుకో జూచేవాడు. మా అమ్మ ఈనాటికికూడా ఒక పురాణం గాని, హరికథగాని, భాగోతంగాని ఏమిటో ఎరగదు. అటువంటివాటికి తీరికలేదు ఆవిడకు తీరినా ఆవిడ కవి అర్థం కానూకావూ, బాగానూ ఉండవూ! ఇక నేను ఉండనే ఉన్నాను, నాభార్య అన్నట్టు, ఆవలించి అయినా "అబ్బ! శ్రీరామచంద్రా!" అనుకోని పరమనాస్తికుణ్ణి!

ఎటూచ్చి నాభార్యే అంగీకరించదు, తనవారంతా ఆస్తికులై మా కంటె వెలగబెట్టిం దేమీలేదని. మా మామగారు అపర రామదాసు. ఆయన ఇప్పుడు రెండవ రామకోటి రాస్తున్నాడు. భద్రాచలంలో ఆయన్ని ఎరగనివాడు లేరని ఆయనేచెప్పకుంటాడు కనక నిజమే అయిఉండాలి. మా పెద్దబావమరిది పైరాగిముండాకొడుకై తిరుగుతూ, పెళ్లీపెటాకులూ లేకుండా, గంజాయిగాళ్లదగ్గిర చేరినా వాడి నోటివెంట వేదాంతం తప్ప రాదు. మధ్యమధ్య తనే ఆయొక్క విరాట్స్వరూపం అనే భ్రమలోపడి అందర్నీ హేళనపెడుతూ ఉంటాడు కూడానూ. ఇక మా రెండో బావ మరిది భజనలు చెయ్యటానికి ప్రసిద్ధి. వాడులేని భజనలూ సప్తాహాలూ ఉండవు మాప్రాంతాల. అసలు భజనతంతు వాడికి తెలిసినట్టు మరొకరికి తెలియదుట. (భజనకొకతంతుకూడా ఉందని నా అంతట నేను ఊహించగలిగిఅయినా ఉండను.) మా రెండో అబ్బాయి ముఖ్యంగా తరంగాలు పాడటంలోనిధి. బాలగోపాలతరంగం ఆవెల్లటూరాయన పాడితేనే వినాలి మళ్లీ మా బావమరిది పాడితేనే వినాలి అని ఒకఅభిప్రాయం ఉంది కొంతమందిలో.

పోతే, మా అత్తగారు! ఆవిడ కాపరానికి వచ్చిన చాలాసంవత్సరాలవరకూ ఏమీ ఎరగనిదాన్లేలే ఉండి ఉండి అకస్మాత్తుగా ఒకనాడు తనే అందరికన్నా తలదన్నిన భక్తురాలని రుజువుచేసుకున్నది. సాక్షాత్తూ ఆ శ్రీరామచంద్రమూర్తి ఆవిడవంటిమీదికి వచ్చాడు...అదికొంచెం వివరంగా చెప్పవలిసినకథ.

మా మామగారు మొదటి రామకోటి పూర్తిచేస్తూఉండినరోజు లవి. ఆరోజుల్లో మా అత్తగారికి ఒంటో సరిగా ఉండటంలేదు. ఈబ్రాహ్మడేమో భోజనాలముందర రామకోటి పెట్టుకుని రెండుజాములదాకా వడ్డనకు అనుజ్ఞ ఇచ్చేవాడు కాడు.

ఒకనాడిట్లాగే మా మామగారు రామకోటి రాసుకుంటున్నాడు. మా అత్తగారు ఆయనకు ఎదురుగా గోడకు చేరగిలబడి కూర్చుని, "దబ్బునకానిస్తురూ! నాప్రాణం పోతున్నదీ!" అని అంటున్నది. ఇంత దైవచింతనలేని భార్యను తనకు అంటగట్టటంలో భగవంతుడి ఉద్దేశం ఏమై ఉంటుందా అని ఆశ్చర్యపడుతూ మామామగారు రామకోటి రాస్తూండగా, నిస్తాణిగా కూర్చుని ఉండినమా అత్తగారు చప్పన నీలుక్కుపోవటం ఆయనకళ్లపడింది.

"ఏమండీ? మనింటోకూడా ప్రతిరోజూ భజనచేసుకుందాం?" అన్నది నాభార్య.

"ఇప్పడెవరింటో చేసుకుంటున్నా రేమిటి?" అన్నాను చదువుతున్నపుస్తకం మూసిపెట్టి. మాది చాలా అన్యోన్యదాంపత్యం. రోజూ కీచులాడుకునే భార్యా భర్తలకు ఒక్కరోజయినా అన్యోన్యంగా ఉందామని ఉండటం సహజం. నాకుమటుకు ఏనంకపెట్టుకుని మారాజితో కీచులాడుదామా అని ఉంటుంది. అదృష్టవశాత్తూ ఇప్పుడు నాకు దొరకవలిసిన విషయం దొరికింది — దేవుడు!

నాభార్యకు నామీద అపారమైన ప్రేమ ఉందనటానికి ఎటువంటి సందేహమూలేదు. నలుగురుపిల్లల్ని కనికూడా అన్నివిధాలా కంటినిరెప్పలాగ కనిపెట్టి ఉండటమేకాక నామీద తనకు పెంచినమోహముట-అంటుంది మారాజి! తనపిల్లలంతా పళ్లేటిగాని నావంటి మంతమామిడిపళ్లుకారుట! ఇదంతా నేను లేకితనంగా చెప్పుకుంటున్నా ననుకోవద్దు. నేనంటే అంత మమత ఉన్నా మారాజికి నన్నుచూస్తే ఒకందుకు అలుసు—నేను నాస్తికుణ్ణిట! నావైపువాళ్లంతా కూడా నాస్తికులేట! తనూ, తనతల్లిదండ్రులూ, తన అన్నలూ పరమ భాగవతోత్తములుట!

మా వైపువాళ్లంతా నాస్తికులని నేను ఒప్పుకున్నాను. మా నాన్న దేవుడిపేరు చెప్పి కాసేఖర్చు చెయ్యవలసివస్తే, "ఆఁ! భగవంతుడు తిరపతిలోనేఉన్నాడా ఏమిటి? ఇక్కడలేడూ? గుళ్లోకి పోయి కొబ్బరికాయలు కొడితేనే సంతోషిస్తాడా

కొడవటిగంటి గుటుంబరావు

"అమ్మాయి! ఒసే, మీ అమ్మకు పైత్యపుదడ వచ్చినట్టుంది, ఒకసారి ఇట్లారావే!" అని ఆయన కూతుర్ని కేకపెట్టాడు.

మా అత్తగారు కోపంతో చలించిపోతున్నదానల్లే కంపిస్తూ, భయంకరమైనకళ్లతో భర్తవంక చూస్తూ, "నాకుపైత్యమంటావుట్రా? చూడు, నిన్నేంచేస్తానో! వెట్టు - నాకుహారం వెట్టు! వెడతావా, లేదా!" అని వెడబొబ్బలు వెట్టింది.

నాభార్య—అప్పటి కింకా నాకు వెల్లికాలేదు; పసిది—తండ్రికేకవిని పరిగెత్తుకుంటూ వచ్చి, తల్లివెడ బొబ్బలకు నిర్ఘాంత పోయి వణుకుతూ అట్లాగే నిలబడ్డది. ఇదంతా ఇట్లా ఎప్పుడు జరుగుతుందా అని కనిపెట్టుకున్న వాళ్లల్లే పొరుగింటి పుల్లమ్మా, ఎల్లమ్మా అక్కడ మరుక్షణంలో హాజరయినారు.

"త్రిపురమ్మకుపూనింది!" అన్నది పుల్లమ్మ, వెంటనే జరిగిం దంతా అర్థంచేసుకుని.

"అపరాధం అనవయ్యా, పిచ్చి బ్రాహ్మడా! నువు రామకోటిరాస్తున్నావాయెనూ! మరిదానికి శాంతి వద్దూ? మొక్కుకో—సంతర్పణ చేస్తా నని మొక్కుకో!" అన్నది ఎల్లమ్మ.

"ఓహో, ఇదా సంగతి?" అన్నట్టు మా మామగారు అక్కడ ఉన్న వారిసాడ ఒక చిరునవ్వు ప్రసరింపజేసి, భార్యవంక తిరిగి, "నా కామాత్రం తెలియదా, స్వామీ! నికోటి పూర్తికాగానే భద్రాచలం రానా? నిన్నుదర్శించనా? వైభవంగా సంతర్పణ చెయ్యనా—వెయ్యి బ్రాహ్మణ్యానికి?" అని మృదువుగా తనభార్య వంటిమీదికి వచ్చిన శ్రీరామ చంద్రమూర్తిని మందలించాడు. ఆయన మాటల ధోరణిచూస్తే ఆయొక్క శ్రీరామ చంద్రమూర్తి ఈమాత్రం తెలుసుకోలేనందుకు మా మామగారు ఆశ్చర్యపడ్డట్టూ, ఆసారికి రామచంద్రుడి అజ్ఞానాన్ని తాను క్షమించినట్టూ కనపడ్డాడు. అయితే ఎదురుగా సాక్షాత్కరించిన శ్రీరామచంద్ర మూర్తిని విగ్రహరూపంలో భద్రాచలంలో చూడటం ఎందుకో నాకర్థం కాలేదు!...అయినా నామామగారి వంటి పరమభాగవతోత్తముడి ఉద్దేశాలను విమర్శించటానికి నేనెవణ్ణి? నాభార్యా, మామగారూ స్వయంగా చెప్పిన సంగతులే ఇక్కడ రాస్తున్నాను గాని నే నేమీ కల్పించటం లేదు, ఊహించడంకూడా లేదు.

అట్లా ఊహించ దలుచుకున్నవాణ్ణే అయితే, మా మామగారు మా అత్తగార్ని చూసి అసూయ పడ్డట్టు ఊహించగలను. నిజానికి, చూడండి, పేరుపడ్డ రామదాసు మామామగారు, రామకోటి రాస్తున్నది మా మామగారు, గడ్డాలూ మీసాలూ పెంచుకున్నది మా మామగారు, రామకోటి రాసినందుకు తద్దోషపరిహారార్థం సంతర్పణ చెయ్యబోతున్నది మా మామగారు! (రామకోటి రాయటానికి జ్యేష్ఠా నక్షత్రానికి చేసినంత శాంతి చెయ్యాలల్లే కనపడుతుంది మరి!) చివరకు ఆ రామచంద్రులవారు మా అత్తగారివంటిమీదికి వచ్చి ఆమెను పవిత్రం చెయ్యటం మేమిటి? ... ఇట్లా ఊహించగలను కాని నా ఊహ నిజమని నాకే నమ్మటానికి లేదు.

ఎందుకంటే—

పైకథవినండి. ఆనాటికి మాఅత్తగారికి గుగ్గిలంపొగా పాడువేసి వళ్లు తెలినేటట్టు చేశారు ఎల్లమ్మ్మ, పుల్లమ్మ్మ. ఆతరవాత ఆవిడను బావి దగ్గిరికి తీసుకుపోయి ఇన్ని బిందెలు తోడి ఆ విడకు స్నానంచేయించి వాళ్లు వెళ్లిపోయినారు.

కాని రెండుమూడు రోజులకు మా అత్తగారికి మళ్లీపూనింది. ఆనిడ మళ్లీ "హారం! హారం! ... నాకు హారంకావాలి!" అని వెడబొబ్బలు వెట్టింది.

మా మామగా రీసారి రాముడికి కటీబిటీగా చెప్పేశాడు—"స్వామీ! నిన్ను నమ్మినభక్తుల్ని నువ్విట్లా బత్తిడిచేస్తే ఎట్లా? నీకు శాంతిచేస్తా నని నీకు నేను వాగ్దానం చేస్తినే! నీకు నాపరిస్థితులన్నీ తెలుసునే!"

కాని మాఅత్తగారుమటుకు తన ధోరణి మానలేదు.

"స్వామీ, నేను నీభక్తుణ్ణి. నువ్వు భక్తులకు దాసుడివి. నువ్వునన్నేమీ చేయలేవు...ఇక సర్దుకోవాలి! లేకపోతే వీలులేదు!" అని మామామగారు భార్యమీద ఎగిరిపడ్డాడు.

తరవాత అప్పుడప్పుడూ మా అత్తగారికి పూనుతూనేఉండేది. మామామగారు "స్వామీ, సర్దుకోవాలిడూ!" అని రాముణ్ణి తొందర చేస్తూనే ఉండేవాడు.

నిరాకారుడైన శ్రీరాముడియందు అంత భక్తిప్రేమ విశ్వాసాలు కలిగిఉండిన మామామగారు,

రాముడు ఏక్షణాన సాక్షాత్కరించుతాడో, తన భార్యనోట ఏక్షణాన పలుకుతాడో అని గడగడలాడిపోతూండేవాడు. రామచంద్రమూర్తి తనయింటికి రావటం తనమంచికి కాదన్నట్టు ఆయనభావించేవాడని పిస్తుంది, ఆయన ప్రవర్తనచూస్తే. కాని భక్తుడికి అటువంటి మనస్తత్వం అసంభవం! అందుకనే అన్నాను భక్తుణ్ణి విమర్శించేటందుకు నే నెవణ్ణని.

నా భార్యవైపువాళ్లను గురించి ఇంత వివరంగా చెప్పాను. రాతలో చెయ్యి తిరిగినవాణ్ణి కావటంచేత నేను కొంతయుక్తి వినియోగించి, మా మామగారి కుటుంబాన్నిగురించి అంతా నిజమే రాసినప్పటికీ, మా వాళ్ల నాస్తికత్వం కంటె నాభార్య వైపువాళ్ల ఆస్తికత్వం ఏమంత ఘనంగా లేదని వినేవాళ్లకు అనిపించేట్టు చేసి ఉండవచ్చును. నారచనకు వశులై ఎవ్వరూ నావైపువాళ్లను శ్లాఘించావద్దు, నాభార్యవైపువాళ్లను నిరసించావద్దు.

ఏమంటే ఆస్తికత్వమేమిటో, నాస్తికత్వమేమిటో మన మెవరమూ ఎరగము. మేమంతా నాస్తికులమేనని నేను అంగీకరించబట్టే నాభార్య మావాళ్లను నాస్తికులని దెప్పగలుగుతున్నది. "కాదు, మేము ఆస్తికులమే!" అని నేను నానోటివెంట అన్నట్టయితే నాభార్య ఏమీచెయ్యలేదు. మెకటికి పురాణాలుకూడా ఇటువంటి చిక్కులోనేపడినై. "నాకన్న దేవు డెవడురా, కుర్రకుంకా! జగన్నాథుండ, నాకంటె నీభూత శ్రేణికి రాజు లే డొకడు!" అన్న హిరణ్యకశిపుణ్ణి భాగవతకర్త నాస్తికుడన్నాడు. (అంతకంటె చండాలమైన మాటలుకూడా అన్నాడు లెండి.) "నేనే సమస్తచరాచర ప్రపంచానికి నాథుణ్ణి, మామేవశరణంవ్రజ" అన్న కృష్ణుణ్ణి భారతకర్త,ఆస్తికుణ్ణి చెయ్యటంతో పోనివ్వక సాక్షాత్తూ ఆ మూలవిరాట్టుయొక్క భౌతికస్వరూపం చేసిపారేశాడు. అట్లాగే "ఇందుగల డందులేడని సందేహమువలదు. చక్రి సర్వోపగతుండు" అన్న ప్రహ్లాదుడు నాస్తికుడని నాభార్య అనలేదుగాని, "దేవుడు గుళ్లోనే ఉన్నాడా ఏమిటి? మన ఇంటోలేడూ?" అన్న మానాన్నను నాస్తికుడనటానికి సందేహించదు. కనక, అయ్యా, చెప్పలేం!

నిజమైన ఆస్తికుడికీ నాస్తికుడికీ మతవైషమ్యం ఉండితీరాలి. ఆస్తికుడు నాస్తికుడికి కాళ్లుకడిగి పిల్లనివ్వడు.నాభార్య ననున్ను అన్నివిధాలాప్రేమతో చూసినా నాస్తికత్వాన్నిమటుకు తప్పపట్టంలో అర్థంలేదు. ప్రపంచంలో ఎంతమంది ఆస్తికులున్నారో అంతమంది భగవంతుళ్లున్నారు. ఒకడి భగవంతుడితో ఒకరు తప్పపట్టటానికిలేదు. ఇప్పుడిప్పుడు మతబుద్ధి నశించి నాగరికత ప్రబలటంవల్ల ఒకమతంతాలూకు భగవంతుణ్ణి మరొకమతం సహించటంనేర్చుకుంటున్నది—" అంతా ఒకటే! మీరు అల్లాఅంటారు, మేం కృష్ణుడంటాం, కిరస్తాన్లు క్రీస్తు అంటారు!" అంటే పేరులో ఏమీలేదని తాత్పర్యం. కాని మన ఆస్తికత్వం అంతటితో ఆగలేదు. మనదేవుడికి వెంట్రుకలు కావాలి, రక్తంకావాలి, లంచాలు కావాలి, దుష్టుడికి దూరంగా ఉన్నట్టు మనం మన దేవుడికి దూరంగా ఉండాలి. మనసామీప్యానికిగాని ఈదేవుడు వచ్చాడో మనకేదో ఆపద ఉందన్నమాటే! ఎందుకో తెలియకుండా చెంపలు వాయించుకుని అపరాధం అనాలి—దేవుణ్ణి ఎట్లాగైనా సాగనంపాలి. తిరపతికి పోదామని ఊరికే అనుకోనైనా కూడదు! చెంపలు వాయించుకుని, ముడుపులుకట్టి, కొండలెక్కి, దేవాలయనిధికి దోచిపెట్టి, సంతర్పణలు చేస్తామని వాగ్దానంచేస్తే అమృతాంజనం అవసరంలేకుండా తలనొప్పిపోతుంది, వాము పోచ అవసరం లేకుండా కడుపునొప్పి పోతుంది! ఈ పరిస్థితులను సహించగలిగిన వాడు ఆస్తికుడు, సహించలేనివాడు నాస్తికుడు!

* * *

"ఏమండీ? ప్రతిరోజూ మనింటో కూడా భజన చేసుకుందాం?" అన్నది నా భార్య ఒకనాడు.

"ఇపు డెవరింటో చేసుకుంటున్నారేమిటి?" అన్నాను. నాభార్యకాపరానికి వచ్చినకొత్తలోనే నేనూ ఆవిడా ఒకవిధంగా రాజీపడ్డాం—ఆవిడ తన యిష్టంవచ్చినప్రకారం భగవంతుణ్ణి ధ్యానించుకునేటట్టూ, నేను మటుకు అందువిషయమై బాధింపబడకుండా ఉండేటట్టూ. ఆరాజీని అతిక్రమించి నాభార్య నాదగ్గిర దేవుడి విషయమైనప్రశంస తెచ్చింది కనక ఆవిణ్ణి కొంత క్రాసిగులో పెట్టటానికి నాకు అధికారం ఉందని నేనను కున్నాను.

నేనడిగినదానికి నాభార్య "పోనిస్తురూ! మనకు ఒకళ్లతో పోటీ ఏమిటీ?" అన్నది.

"అయితే 'మనంకూడా' అని ఎందుకన్నావు?... దీన్నే ఇంగ్లీషువాళ్లు ఆడతర్క-మంటారు."

"ఇంగ్లీషువాళ్లకు తెలుగు వచ్చునా చమిటి?...అదంతా ఎందుకులెస్తూ? మనింటో భజనచేసుకుందాం."

"ఏందుకూ?"

"ఎందుకేమిటి? భజనచేస్తే ఇంటికీ వంటికీ మంచిది. దుష్టగ్రహాలు ఆసించవు."

"దుష్టగ్రహాలు ఆసించకుండా ఉండటానికి చీనాలో ఏం చేస్తారో తెలుసా? టపాకాయలు కాలుస్తారు. మనంకూడా—"

"ఏమి ఎగతాళండీ! మనం చీనావాళ్లమా ఏమిటి? డబ్బు ఏగానిఖర్చులేకుండా భజన చేసుకోటానికింత వితర్కస్తున్నారు గాని టపాకాయలు కొంటారూ?"

"కొంటాను! దేవుణ్ణి భజనచేస్తున్నందుకు కళ్లు నెత్తిమీదకి వచ్చేవాళ్లున్నారు. టపాకాయలుకాల్చేవాళ్లు కాలుతుందేమో కాని కళ్లునెత్తిమీదికిమాత్రం రావు."

నాభార్య నావంక చాలసేపు విచారంతో చూసి, "నేను అడిగినదానికీ మీరు మాట్లాడేదానికీ ఏమైనా సంబంధం ఉందీ? రెండక్షరాల్లో చెప్పేదానికి ఇంత రభస ఎందుకు చెప్పండి!" అన్నది.

"సరే, నీయిష్టం-నీ పిల్లలయిష్టం! నేనుమాత్రం భజనచెయ్యను.మీరు నాకు ఏనాడు అడ్డంవస్తే ఆనాడు ఇది ఆపుదలచేస్తాను!" అన్నాను.

ఎటుపోయి ఎటువచ్చినా మంచిదని నాభార్య నాకేమీ జవాబుచెప్పలేదు.

ఆరోజునించీ మాయింట్లో భజన ప్రారంభమయింది. మాపిల్లలు నలుగురూ భజనలు చేసేవాళ్లదగ్గిరికి వెళ్లి కోరపాండురంగ భజనకీర్తనలు నేర్చుకోసాగారు. మా ఆవిడకూడా వడ్డించేటప్పుడూ, వంటచేసేటప్పుడూ కసువు వూడ్చేటప్పుడూ కీచుగొంతుతో ఆకీర్తనలు మననంచేసుకోవటం వింటూండేవాణ్ణి.

మా ఇంట్లో భజనచెయ్యటానికి అనుజ్ఞఇచ్చిన వారంరోజులకు నేను నాభార్యతో అన్నాను:

"ఏమే ఇవాళ వెంకట్రావు బాదరునించి వచ్చాడు, కనిపించాడు—"

"వెంకట్రావంటే కాంతమ్మ మొగుడా? నల్లగా పొట్టిగా అసహ్యంగా ఉండేఆయన!" అని నాభార్య నాకు అడ్డం వచ్చింది.

"సరేలే! అసలుసంగతి విను. ఈ భజనలు మొదలుపెట్టినతరవాత వాళ్లింట్లో మాణిక్యమంటి వెండిగిన్నె పోయిందిట! నామాటవిను. ఈభజన ఎందుకు? మానెయ్యి!"

"చాల్లెండి! భజనచెయ్యటమేమిటి, వెండిగిన్నె పోవటమేమిటి? నేనేం తెలివితక్కువ దద్దమ్మ ననుకున్నారా? కావలిస్తే ఆయన్నడంతా కథరాయమనండి!"

"అప్పుడు నమ్మదగినట్టుగా ఉంటుందేం? ఎంతకష్టపడి రాసినా నేను రాసేకథలు నమ్మదగినట్టుగా ఉండవు! కాదూ? పోనీ. నాకేం? నీయిష్టం!"

ఒకనాడు మా పెద్దమ్మాయి నా దగ్గిరికి వచ్చి, "నాన్నా, నాన్నా! 'పాండురంగప్రభో' పాటకు స్వరం వేసిపెట్టవూ? నేను హార్మనీమీద వేసుకుంటా, నాన్నా!" అని గంతులువేసింది. అది మాండ్‌తాగంమీద ఒక మరాఠీకీర్తనకు అనుకరణం. ఆ కీర్తనకు స్వరంవేసి, నేనువాయించి, మాపెద్దపిల్లచేత వాయింపించటం పూర్తిగా ఒకపూట పని అయింది. ఆరోజు సాయంకాలం నేను బయటికి పోతుండగా మారెండోపిల్ల తనకు సరిగమలు నేర్పమని అర్జీపెట్టుకుంది. రేపు చూస్తాను లెమ్మని నాదారిన నేను వెళ్లాను.

ఆరాత్రి పెద్దదితప్ప మిగిలిన ముగ్గురూ నాదగ్గిరికి వచ్చి ఫిర్యాదు చేశారు — మా పెద్దది భజనకు హార్మొనిస్టుపనిచేసి భజన యావత్తూ తగలవేసిందిట. ఆ విషయమై తీర్పు నావల్లకాదని పిల్లలకు నచ్చచెప్పటానికి నాకు ఒకగంట పట్టింది.

మరొకనాడు మాపెద్దపిల్లను ఎవరో శ్లాఘించారుట, భజనచేస్తుంటే విని— "చక్కాముది ఏం వరహాలగొంతే! అది పాడుతుంటే అంతా సినిమాలో పాడినట్టుంటే!" అని.

దానిఫలితం, మిగిలిన ముగ్గురు పిల్లలూ దానిమీద సత్యాగ్రహం పూనారు. దానితో కలిసిపాడరు. అది ఒకచరణం పాడితే వీళ్లు 'మరొక చరణం పాడతారు. ఆఖరుకు గొంతులన్నాశ్రుతిలో కలపరు. అది త్వరగా పాడితే వీళ్లు మెల్లిగా పాడతారు.

ఇక పెద్దది అపరనారదు డైపోయింది. అది మేలుకుని ఉందంటే పాడుతూఉందన్న మాటే. ఎవరన్నా

"కాదు!"

"చూశారా?"

"చూడను!"

నాభార్య పాశుపతం ప్రయోగించింది—నాదగ్గిర కూర్చుని నాతల నిమురుతూ, "ఇంత బతిమాలుతుంటే ఒప్పుకోకపోవటానికి మీకు నోరెట్లా వస్తున్నదండీ!" అన్నది.

సరే, ఆ సాయంకాలం మాయింటో భజనకు నేను అతిథిని. మా వాళ్లు ఆనాడు చేసినది భజనకాదు కోలాహలం. ఏచిన్న విషయంలోనూ నాభార్యాపిల్లలు ఒకరితో ఒకరు ఏకీభవించలేదు. భగవంతుడి సాన్నిధ్యంలో అందరూ ఒకటేనన్నది నేనా నాడు ప్రత్యక్షంగా చూశాను—భజనదగ్గిర మావాళ్లంతా మాపసిదానితో సమానమైనారు.

ముందు మాపెద్దపిల్ల హార్మోనియం తెచ్చి దగ్గిరపెట్టుకుని కూర్చున్నది. ఆతరవాత మిగిలిన నలుగురూ చేరారు. "పాండురంగని భజనకు బోవా భక్తులందరు రారమ్మా" అనేకీర్తన ప్రారంభించారు. మా పెద్దది విడిగా హార్మోనియం వాయిస్తేనే చెప్పతరం కాకుండా ఉంటుంది. దానికి పడ్డచోట త్వరత్వరగా వాయించి పడనిచోట్ల ఏకుసింజ తీసినట్టు సాగతీసి వాయిస్తుంది. ఇక నలుగురో కలిసి పాడేభజనలో అది హార్మోనియం వాయించటం ఎట్లా ఉంటుందో చెప్పనవసరంలేదు. మధ్య మధ్య దానిచేతికి తప్పమెట్లుకూడా తగులుతూ ఉంటాయి. ఇది జరిగినప్పుడల్లా మారెండోది ఆడటార్జానుకేక పెట్టినట్టుకేక పెడుతుంది. అప్పుడు మా మూడోది కడుపారా నవ్వుతుంది.

పాడటం మానేశాడో, ఎవరికోతంపులుపెట్టాడన్నమాటే! అందుకని దేవతలంతా నారదుణ్ణి నీవంటిభక్తుడులేడని ఉబ్బించి, ఆముండాకొడుకును రోజల్లా పాడేటట్టు చేస్తూండేవాళ్లు. నువ్వుకూడా పెద్దపిల్ల విషయంలో అట్లాగేచెయ్యి—ఇంటికీవంటికీ మంచిది. ఇక రెండోదానిసంగతి—"

కాని నాభార్య రెండో దాని విషయం నాతీర్పు వినటానికి ఆగలేదు, ముద్దుగా మొహం చిట్లించుకుని నాదగ్గిరినించి అవతలికి వెళ్లిపోయింది.

తరవాత వారంరోజులదాకా నాభార్య నాసహాయం అపేక్షించలేదు. భజనలు జయప్రదంగా లేవని నేను ఊహించగలిగాను.

ఆఖరుకు మాఆపడ నాతో రాజీకివచ్చింది.

"ఒక్కనాడు మీరు మేంభజన చేసేటప్పుడు దగ్గిర ఉండండి. ఈ కొరువులకు నామాటంటే బొత్తిగా లక్ష్యం లేకుండా ఉంది! రెండు రోజులు మీరు దగ్గిరఉండి వాళ్లచేత భజనచేయిస్తే ఇంత అల్లరి ఉండదు. వాళ్లకు మీరంటేగురి. నాలుగైదు రోజులు ఓపికపట్టారంటే ఆతరవాత మీరు మాచాయలకు రాకుండానే పని జరిగిపోతుంది—"

ఆవిడను ఈ విధంగా మాట్లాడనిస్తే ఒకరోజుకాస్తా నెలలూ సంవత్సరాలూ అయిపోతుందని, "ఈ విషయం మాత్రం నన్ను బాధించకు!" అన్నాను, ఆవిడకు అడ్డంవచ్చి.

"నామాట వినరూ? పండు కాదూ?"

దాన్ని పలకరిస్తే పాడుతూనే "ఏం కావాలి?" అన్నట్టు తల ఊపుతుంది. వాళ్లడిగినదానికి అవుననో, కాదనో, తనకు తెలియదనో, అంతే ననో పాడుతూనే సంజ్ఞ చేస్తుంది తల ఊపుతో. అది దొడ్లోనో ఏమూలో పాడుతూఉంటే, నాభార్య దేనికైనా దాన్ని కేకపెడితే అది పాట ఆపి "ఓయ్" అనకుండా, పాడుకుంటూ తల్లిదగ్గిరికి వచ్చి పాడుతూ నిలుచుంటుంది.

నాభార్యకు ఒళ్లుమండి దాన్ని ఏదోవిధంగా మాట్లాడేటట్టుచేస్తుంది. మాపెద్దది కోపం పట్టలేక, "ఏంబర్చలేనితనమే, తల్లీ!" అనిదెప్పి సమాధానం చెప్పకుండా మళ్లీ పాడుకుంటూ వెళ్లిపోతుంది.

రెండు మూడు రోజులపాటు నాభార్య పెద్దదాని కూనిరాగం వినపడీపడ్డట్లా, "అబ్బ! తలపట్టి పోతున్నది. తల్లీ—నీని కూనిరాగాలతో!" అని నాకు వినపడేటట్టు విసుక్కునేది. ఇది ఎట్లాగూ నాదాకా వచ్చేసంగతే నని ఊహించి నేను జోక్యం కలిగించుకోలేదు.

ఆఖరుకు నాభార్య నాదగ్గిర ఫిర్యాదుచేసింది—పిల్లలందరిమాదాకూడా! అంతా విని నాతీర్పు చెప్పసాగాను.

"ముందు పెద్దదాని సంగతి విచారింతాం. అది రోజల్లా పాడుతుండటావు. పాట ఆపిస్తే దెప్పతుండటావు. అదిపాడేది మీరు భజనచేసే కీర్తనలేనా? ఇంకేం? అది రోజల్లా భజనచేస్తున్నది. ఇందులో తప్పేముంది? వెనకటికి నారదుడూ ఇంతే—రోజల్లా పాడుతూనే ఉండేవాడు.

నాభార్యా పిల్లల్ని కసిరినమీదట మళ్లీ భజనసాగుతుంది. మా రెండోదీ మూడోదీ వాళ్లకు జ్ఞాపకంవచ్చిన చరణాలు వాళ్లయిష్టం వచ్చిన శ్రుతుల్లో పాడతారు.

నేను చూసిననాటికి భజన దీనికిందికి తేలింది—మాపెద్దపిల్లప్రాణానికి తనసంగీతం పాడే నేర్పు ప్రకటించే పాటకచ్చేరీ, రెండోదానికీ మూడోదానికీ అల్లరిచేసే అవకాశం మూడోనాలు గోడానికి చాటుగా ప్రసాదం పొదంచేసే అవకాశం, నాభార్యకు పిల్లలమీద తను అధికారంచలాయించటానికి అవకాశం. ఇందులో ఎవరికీ జయంచేకూరకపోవటాన మా ఇంటిభజన ఏవిధంగానూ రక్తికట్టకపోయింది.

నాభార్య ఎన్నడూ పిల్లల్ని కొట్టదు. ఆనాడు వాళ్లంతా తన్ను నా ఎదట పరాభవించటం సహించలేక, నామాటవినక తను ప్రారంభించిన భజన ఇట్లా పరిణమించటం నేను కళ్లారా చూశానన్నది తెలుసుకుని, పట్టలేక పిల్లలందర్నీ తలా ఒకటీ పెట్టింది. ఆనాటికి భజన ఆఖరయింది.

మా ఆవిడమనస్సు కష్టపడుతున్నదని గ్రహించి, నేను, "నువ్వెందుకు, పాపం, వృథాగా హైరానపడతావు? దేవుడిదగ్గిర పిల్లలకు అల్లరిచేసేటందుకూ నవ్వేటందుకూ అధికారం లేకపోతే ఇంకెవరికుంది? భజనఅంటూ పెట్టినదానివి నీఇష్టం వచ్చినట్టు నువ్వుచెయ్యి. వాళ్లఇష్టం వచ్చినట్టు వాళ్లను గోలచెయ్యనీ! భజనవల్ల మనస్సుకు కాస్త శాంతి రావాలి కాని వ్యధకలిగితే ఎట్లా?" అని బోధించాను.

"అయితే మానెయ్యండి!" అన్నది నాభార్య కళ్లనీళ్లపర్యంతమయి.

అభిమానవతి, ఎగతాళి చేస్తే దారికి రాదని ఆరాత్రి నా భార్యను బుజ్జగించి మంచిచేసుకుని ఒకసలహా చెప్పాను.

"నా మాట విని వారంరోజుల పాటు ఈ భజన ఆపేసెయ్యి. ఆతర వాత నేను పిల్లను ఎట్లాగైనా దారికి తెస్తాను," అన్నాను.

"ఈ రాక్షససంతానంతో భజనలుకాదు"—అని మా ఆవిడ మిగిలినది నా ఊహకు వదిలివేసింది.

అయితే నేను చెప్పినసలహా జయప్రదంగా పనిచెయ్యలేదు. మా ఆవిడ భజనమానేసినా మాపిల్లలు మాత్రం మానలేదు. యథాసమయానికి వాళ్లంతా చేరి మామూలు ధోరణిలోనే భజన ప్రారంభించారు. తల్లి దగ్గిరకూడా లేదేమో, వాళ్లారోజున చేసిన ఆగం ఇంతా అంతా కాదు. వ్యవహారం ముదురుతున్నదని తోచగానే నేను భజన ఆపుదలచేయించి భోజనాలు పెట్టించాను. ఈవిధంగా రెండు మూడు రోజులు జరిగిన తరవాత మా ఆవిడ, "వీళ్ల అల్లరి ఎట్లాగైనా మానిపింతురూ! పొద్దూ కనివ్వరు. తల పట్టిపోతున్నది," అన్నది నాతో.

ఆనాటితో నాభార్య నాకు సాంతంగా ఓడిపోయింది. మళ్లీ ఎన్నటికీ ఇటువంటి ఎత్తు ఎత్తనని ఆవిడచేత వాగ్దానం చేయించుకుని మాపిల్లల చేత ఈ అల్లరి మానిపించాను. దానికి నేను చేసిం దేమిటంటే ఒక గ్రామఫోనూ నాలుగు రికార్డులూ తెచ్చి ఇంటో పెట్టాను. మాపిల్లలు అల్లరిపిల్లలు కావచ్చుగాని అందరూ సంగీతమంటే చెవి కోసుకుంటారు. సాయంకాలంపూట నేను పిల్లల్నందర్నీ చుట్టూ కూర్చోపెట్టుకుని ఆ నాలుగు రికార్డులూ మోగించేవాణ్ణి.

అంతటితో నాభార్యకు భజన పిచ్చివదిలింది. వదిలించనుకున్నాను. ఎందుచేతనంటే ఆమధ్య ఒకనాడు మా ఆవిడ నాతో, "ఏమండీ, విన్నారూ? ఈమధ్య మనింటిపక్కన ఉండేవాళ్లే, వాళ్లపిల్ల, మూగది, కుసుమహరనాథ్‌జపం చేస్తే నోరు వచ్చిందిట. రోజూ వెయ్యిసార్లు 'కుసుమహరనాథ్' అనుకునేదిట!... మనింటో ఏమీ లేదూ!" అంటే, నేను, "మూగది జపం చెయ్యటం వింతకంటె మూగదానికి నోరురావటం వింత ఏవిధంగా ఎక్కువ? మనస్సులో చేసిందంటావా? నువ్వు కూడా రోజుకు పదివేలసార్లు మనస్సులో 'కుసుమహరనాథ్' అనుకో. మళ్లీ భజనఅంటూ పెట్టకు, నీపుణ్యమాయిది!" అన్నాను; "ఆకీర్తనలు ఎంత బాగుంటయ్యనుకున్నారు!" అన్నది; నేను 'సనేమిరా' అన్నాను; నాభార్య నిట్టూర్చి, "పోనివ్వండి. గీతలో లేకపోతే ఏం చేస్తాం?" అని సరిపుచ్చుకుంది. ఇక ఎప్పటికీ అవిడ భజన ఊసెత్తదుకదా అని నేను దిగులుకూడా పడ్డాను—అర్థం లేకుండా.

కాని నిన్ననంటే నిన్న సాయంకాలం మా ఆవిడ బజారుకు బయలుదేరిననన్ను వెనక్కి పిలిచి, "ఏమండోయి! జ్ఞాపకం పెట్టుకుని గ్రామఫోనుషాపులో 'రండయ్యా, రండయ్యా,' రికార్డు తీసుకురండి! మరిచిపోకండి," అని హెచ్చరించింది.